
## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రారంభమైన ఉత్సవాలు

**పెద్దశంకరంపేట, ఏప్రిల్14 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేటలోని శ్రీ గోదాసహిత లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం స్వామివారి ఉత్సవాల అంగరంగ వైభంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుండి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమం, పుణ్యాహ వచనం తదితర కార్యక్రమాలు చేపట్టారు. శనివారం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త, కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, అంతర్గాం పీఠాధిపతి కరన్ భారతి మహరాజులు హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. గోదా సహిత లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని వివిధ రకాల పూలతో, అరటి, కొబ్బరి మట్టలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.చేనేత సహకార సంస్థ మాజీ చైర్మన్ మహంకాళి కృష్ణ మూర్తి, సిద్ధు, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## రాజ్మా గింజలతో అంబేద్కర్ చిత్రాన్ని చిత్రించిన రామరాజు

**గజ్వేల్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు రాజ్మా గింజలను ఉపయోగించి అంబేద్కర్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ రాజు మాట్లాడుతూ అంటరానితనం, వివక్షతపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అన్నారు.





వంట పొలాలను పరిశీలిస్తున్న ఎంపి

## ప్రతి రైతుని బిఆర్ఎస్ సర్కార్ ఆదుకుంటుంది

### మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, ఏప్రిల్ 14, ప్రభాతవాత్త:** అకాల వర్షానికి నష్ట పోయిన ప్రతి రైతుని బిఆర్ఎస్ సర్కార్ ఆదుకుంటుందని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం అర్ధ రాత్రి కురిసిన అకాల వర్షానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అధికంగా వరి పంటలకు నష్టం జరుగడంతో మామిడి, పూరి గుడిసెలకు నష్టం జరిగిన విఘయం తెలుసుకున్న ఎంపి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం దుబ్బాక పట్టణంలో చెల్లాపూర్, మల్లాయిపల్లి వార్డుల్లో పంట పోలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి నష్ట పోయిన ప్రతి రైతుని ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేస్తానన్నారు. బిఆర్ఎస్ సర్కార్ అంటేనే రైతన్నల సర్కార్ అన్నారు. సిఎం కేసిఆర్ ప్రతి రైతుని కంటికి రెప్పాలా కాపాడుకోవాడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నిమ్మ రజితయాదగిరి, గోనెపల్లి దేవలక్ష్మిసంజీవరెడ్డి, జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, నాయకులు చింతల కృష్ణ, మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ కుమార్, ఏఈఓలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన మహానీయుడు అంబేద్కర్

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు

**పటాన్‌చెరు, ఏప్రిల్14 ప్రభాతవార్త:** అణగారిన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భారీ ఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ అన్ని వర్గాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో భారత రాజ్యాంగం రాసిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన స్ఫూర్తితో ముఖ్యంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అంతేకాక దేశం లో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన మహా ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామం నుండి రాళ్లకత్వ గ్రామం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి రాయిని రమ మల్లేష్, ఉప సర్పంచి గణేష్, ముత్తంగి మాజీ పీఏసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, వెంకటేష్, మెట్టు కృష్ణ యాదవ్, అన్వర్ పటేల్, ఏకే ఖాన్, శ్రీనివాస్, మాణిక్యం, గారెల మల్లేష్, గోపాల్, శంకర్, మహేష్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ సంఘం నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కాంగ్రెస్ నేతల చీరల పంపిణీ

**జహీరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్ 132వ జయంతిని పురష్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మహిళలకు చీరలను పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు శుక్రవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు నరేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని రంజోల్ గ్రామంలో మహిళలకు చీరలు పంపిణి చేశారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఉదయ్ శంకర్ పాటిల్, నరేష్‌గౌడ్‌లు సూచించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాజు బానోత్, తేజ బబ్లూ, అనంత్‌రాం, స్వరాజన, అశోక్, అభిలాష్, ఉమాకంత్, నరసింహా, ఖాధర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణి చేస్తున్న కాంగ్రెస్ నేతల దృశ్యం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి హరీష్‌రావు, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

# విద్యతోనే ఆర్థిక సమస్యలు, సామాజిక అసమానతలు దూరం

## డా॥ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో పాలన సాగుతుంది
## దళిత బంధు లాంటి వినూత్న పథకం దేశంలో ఎక్కడ లేదు

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** విద్యతోనే అర్థిక సమస్యలు,సామాజిక అసమానతలు తొలుగుతాయని చెప్పిన డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని విద్య వ్యవస్థ నడుస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్‌లో జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో అయన పాల్గొని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచన ముందుచూపుతో దేశంలో కులాలు, మతాలకు అతీతంగా అందరం కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఆదర్శంగా ముందుకు సాగుతుం దన్నారు. అంబేద్కర్, అమర వీరుల స్ఫూర్తితో రాష్ట్రంలో పాలన సాగించాలనే ఉద్దేశ్యంతో సచివాలయానికి ఓ వైపు అంబేద్కర్, మరో వైపు అమరవీరుల స్థూపం ఉండేలా నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అంబేద్కర్ 125 అడుగల విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో దేశం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, దళిత, ప్రజాసంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు, అధికారులు వేలేటీ రోజాశర్మ, ఫైజాన్ అహ్మద్, శ్రీహరి యాదవ్, కడవెర్గు మంజులరాజనర్సు, మారెడ్డి రవీందర్‌రెడ్డి, సాకి బాల్‌లక్ష్మీఅనంద్, నాగరాజురెడ్డి, పాల సాయిరాం, గ్యాదరి రవీందర్, గ్యాదరి రామస్వామి, పొన్నమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇట్టి మహానీయుల జీవిత చరిత్రను, సందేశాలను అర్థం చేసుకొని ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని సాధన దిశగా కృషి చేయాలన్నారు. భారత దేశాన్ని అభివృద్ధి పథంలో ఎలా ముందుకు నడపాలి, వివిధ దేశాలలో చట్టాలు ఎలా ఉన్నాయి, మన దేశ మానవ స్థితిగతులు ఎలా ఉన్నాయో అధ్యయనం చేసి అందరికీ అమోదయోగ్యమైన చక్కటి రాజ్యాంగాన్ని అంబేద్కర్ మనకు అందించారన్నారు. నేడు ఆ రాజ్యాంగానికి లోబడి వ్యవస్థ నడుస్తుందని, అట్టి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదివి హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. ఉన్నత శిఖరాలలో ఉన్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధన కోసం ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. అదేవిధంగా జై భీమ్ సంఘం నుండి సామాజిక సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలు చేసిన సామాజిక కార్యకర్తలను శాలువాలు, జ్ఞాపికలతో వారు సన్మానించారు. గురుకుల పాఠశాలల విద్యార్థినిలు ప్రదర్శించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ, ఆర్డీవో సాయిరాం, టీఎన్జీవో అ ధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్‌కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సంజీవ్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి హరిప్రసాద్, కన్వీనర్ సామెల్, సభ్యులు దుర్గయ్య, బీసీ సంఘం అధ్యక్షులు మెట్టు గంగారాం, బొందుగుల నాగరాజు, మురళి, విద్యార్థిని, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### దేశానికి మార్గ నిర్ధేశకులు అంబేద్కర్

### -జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**మెదక్ అర్బన్, ఏప్రిల్14 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిన్నతనం నుంచే అనేక వివక్షతలు, అవమానాలు ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శకం చేశారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. ఆయన ఏ ఒక్క వర్గానికి పరిమితం కాదని, ప్రతి వర్గంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించి సమాజంలో ఉన్న అసమానతలు తగ్గించేందుకు ఎంతో కృషి చేశారని, వారు చూపిన సన్మార్గంలో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక జీకేఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డీఎస్పీ సైదులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందని, అన్ని వార్గలను సమ దృష్టిలో పెట్టుకొని ఎంతో ముందు చూపుతో అతిపెద్ద రాజ్యాంగాన్ని లిఖించారని, ఇదే ఇప్పటికీ అనుసరిస్తున్నామని అన్నారు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిధాయకమని, వారి సేవలు ప్రజలకు గుర్తుండిపోయేలా నేడు హైదరాబాద్‌లో 125 అడుగుల అతిపెద్ద కాంస్య విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. విద్యార్థులు

### పోలీస్ ప్రధాన కార్యాలయంలో..

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం మెదక్ పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మెదక్ డీఎస్పీ సైదులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సైదులు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్ధేశం చేసిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ సీఐ శ్రీధర్, ఎస్‌బీ ఎస్ఐ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భారత దేశ ఖ్యాతిని విశ్వమంతా చాటిన మహానీయుడు అంబేద్కర్

### -ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, ఏప్రిల్14 ప్రభాతవార్త:** ఎన్నో కష్టాలకు ఓర్చి రాజ్యాంగాన్ని రచించి భారత దేశ ఖ్యాతిని విశ్వమంతా చాటిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డిలు అన్నారు. శుక్రవారం మాసాయిపేట మండల పరిధిలోని రామాంతాపూర్ గ్రామంలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ సునితా లక్ష్మా రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు, వారి వికాసానికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, దేశంలో అన్ని మతాలు, తెగలకు సమ న్యాయం జరిగేలా అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అని కోనియాడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అవిరళ కృషి సల్పిన వ్యక్తి అని, భిన్న సంస్కృతులకు ఆలవాలమైన మన దేశానికి అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రంచించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నేటి యువత ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు స్టేషన్ శ్రీనివాస్, సత్యనారాయణ బాలేష్, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, సర్పంచి ప్రీతి వేణుగోపాల్‌రెడ్డి, శేఖర్, శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నాయకులు గొర్రె వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

### వెల్దుర్తి మండల వ్యాప్తంగా...

మండల కేంద్రమైన వెల్దుర్తిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం సర్పంచి భాగ్యమ్మ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణాగౌడ్, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణాగౌడ్, అశోక్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, వార్డు సభ్యులు కుమార్, కాంగ్రెస్ నాయకులు, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు కిష్టాగౌడ్, నిరంజన్‌రెడ్డి, మైసయ్య, రాములు, లింగంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

### అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్

**చిన్నకోడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిరా మృత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. డాక్టర్ బి.అర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం అమె మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ చూపిన మార్గంలోనే సిఎం కెసిఅర్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అట్టడుగు వర్గాల సంక్షేమా నికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ప్రజాప్రతినిధులు గాజుల బాబు, సురగోని చంద్రకళరవిగౌడ్, కాసర్ల దుర్గారెడ్డి, కాల్వ ఎల్లయ్య, బట్టు లింగమూర్తి, పాపయ్య, ములకల కనకరా జు, కొండం రవిందర్‌రెడ్డి, మోసర్ల మధుసూదన్‌రెడ్డి, తహశీల్దార్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ,తజయంతి వేడుకలు శుక్రవారం సంగారెడ్డిజిల్లాలో ఘనంగా జరిగాయి. జిల్లాలోని వివిద మండలాల పరిధిలోని గ్రామాలలోని అంబేద్కర్ వగ్రహాలకు ఆయా మండాలలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిద సంఘాల నాయకులు పాల్గోని పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు.మరికొన్ని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు.జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఉత్సహ భరిత వాతవరణంలో ఘనంగా జరిగాయి. పాతబస్టాండ్ సమీపంలోగల అంబేద్కర్ విగ్రహనికి, అంబేద్కర్ భరవనం వద్దగల విగ్రహలకు వివిద సంఘాలు, నాయకులు,ప్రజాప్రతినిధులే, పార్టీల నాయకులు పాల్గోని నివాళులు ఆర్పించారు. పాతబస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహనికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ ఎ.శరత్,రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మేన్ చింతప్రభాకర్,ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,ఆదనపు ఎస్పీ ఉషవిశ్వనాథ్,డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్‌చైర్మేన్ పట్నం మాణిక్యం,మున్సిపల్ చైర్ పర్సన్ బోంగుల విజయలక్ష్మి,బిఆర్ఎస్ నాయకులు బీరయ్య యాదవ్, పులిమామిడిరాజు, శేఖర్‌బిఎస్‌పి నాయకులు ముప్పారం ప్రకాష్.బిజెపి నాయకులు ప్రసాది రవిశంకరఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కొండాపూరం జగన్,శివారజ్‌పాటిల్, ఆశ్వంత్,శ్రీపతిరావు, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

టిఎస్‌యూటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కోషాదికారి టి. లక్ష్మారెడ్డి,రాష్ట్రకార్యదర్శి వై.జ్ఞానమంజరి ఆద్వర్యంలో సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు.అనంతరం సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించి అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి చర్చించారు.మాలమహనాడు జిల్లా అధ్యక్షులు దళితరత్న డాక్టర్ బి.జనార్దన్ ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులు ఆర్పించారు.జిల్లా బార్‌అసోసియోషన్ ఆద్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అద్యక్షులు విష్ణువ ర్ధన్‌రెడ్డి ఆద్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్‌కు నివాళులు ఆర్పించారు.అంబేద్కర్ సేవ సమితి రాష్ట్రఅధ్యక్షులు కొండాపురం జగన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఐబినుండి పాతబస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు రన్‌ఫర్ అంబేద్కర్ కార్యాక్రమం నిర్వహించారు. పోతిరెడ్డిపల్లి సమీపంలోని అంబేద్కర్ విగ్రహనికి స్థానిక 12వార్డు కౌన్సిలర్ రాజెందర్‌రెడ్డి అధ్యర్యంలో స్థానిక నాయకులు అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఫోరంఫర్ బెటర్ అధ్యక్షులు శ్రీధర్‌మహెంద్ర, ఉపాధ్యాక్షులు సజ్జద్‌ఖాన్, ప్రధా నకార్యదర్శి అమిదిపురం హహెష్‌కుమార్‌కార్యదర్శి శ్రీకాంత్,పాండురంగం, సాయి, ప్రభులింగం, రాముతదితరులు పాల్గోన్నారు.

సంగారెడ్డిలోని అంబేద్కర్ భవనంలోగల అంబేద్కర్ విగ్రహనికి టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళులు ఆర్పించారు.కార్యాక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్,జిల్లా ప్రధానకార్యదర్శి ఆనుముల రాంచెందర్,రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్యయాదవ్,కంరోద్దిన్,ఉపాధ్యాక్షులు మర్రి ప్రశాంతి, కార్యాదర్శి మల్లికార్జున్, నాయకులు సాయిలు చారి, పుండరీకం, సిద్దేశ్వర్, భాగయ్య, ఆనందం, కృష్ణయ్య తదితరులు పాల్గోన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న డీఎస్పీ సైదులు



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్,కలెక్టర్‌లు


కౌడిపల్లిలో మాట్లాడుతున్న చిలుము వెంకటేశ్వర్లురెడ్డి


పెద్దశంకరంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


కొల్చారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


ధర్పల్లిలో మొక్కలను నాటుతున్న ఎస్ఐ సుభాష్‌గౌడ్


నర్సాపూర్‌ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న సునీతారెడ్డి, మదన్‌రెడ్డి


చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దళిత నేతలు

# బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**కౌడిపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కౌడిపల్లిలో అంబేద్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్ ఇంజన్‌కు ఏర్పాటుచేసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా జెండా విష్కరణ చేశారు. కాగా వెల్మకన్నెలో ఆయన చిత్రపటానికి, కూకుట్లపల్లి, తునికిలో విగ్రహానికి పూలమాలలువేసి బడుగు బలహీన వర్గాల వారు ఘనంగా నివాళులర్పించారు. కౌడిపల్లి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవ సమావేశాన్ని మండల అధ్యక్షులు రాజీపేట శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఉత్సవ సభకు విచ్చేసిన వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం ఎంపిక చేసి ఇస్తామన్నారు. విగ్రహ ప్రతిష్టకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామాగౌడ్ రూ. 10 వేలు విరాళంగా ఇస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిపి రాజు నాయక్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మహమ్మద్‌నగర్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, జడ్పిహెచ్ఎస్ స్కూల్ కమిటీ చైర్మన్ జగన్, సిఐటియూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, అంబేద్కర్ సంఘం తాలుకా అధ్యక్షుడు ప్రభుదాసు, మన్నె భిక్షపతి, భూషణం, వార్డు సభ్యులు తిరుమల్లేశ్, తదితరలు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేట మండలంలో...**

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండలంలో అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు మురళిపంతులు, సర్పంచి సత్యనారాయణ, ఎంపీటీసీలు, నాయకులు వీణ సుభాష్ గౌడ్, దత్తు, ఆర్ఎన్.సంతోష్‌కుమార్, సురేష్‌గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు దుర్గయ్య, లక్ష్మణ్, సాయిలు, తుకారం తదితరులు పాల్గొన్నారు. పెద్దశంకరంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్ పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవల గురించి కొనియాడారు. అదేవిధంగా బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కోణం విఠల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. మండల బీజేపీ నాయకులు బండల శ్రావణ్ కుమార్, దమ్ము సాయిలు, విశ్వనాథం, సురేష్, సంగమేశ్వర్, అనిల్ పాల్గొన్నారు.

**అల్లాదుర్గం మండలంలో...**

**అల్లాదుర్గం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం అల్లాదుర్గం మండలంలోని ముప్పారం, ముస్లాపూర్, గడి పెద్దాపూర్, చేవెళ్ల, అల్లాదుర్గంలోని ఐబీ చౌరస్తా, ఎంపీపీ కార్యాలయం వద్ద, బీజేపీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. అనంతరం వీధులగుండా అంబేద్కర్ జెండా చేతపట్టి చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. బీజేపీ కార్యాలయంలో నాయకులు కాల రాములు, కె.బ్రహ్మంలు మాట్లాడుతూ సమాజంలో స్వశక్తితో జీవించేందుకు చదువే వెలుగని చాటి చెప్పిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమాల్లో దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, ఎంపీపీ కార్యాలయంవద్ద ఇంచార్జి ఎంపీడీవో శంకర్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి.నర్సింలు పాల్గొన్నారు.

ఫోటో15: కొల్చారంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కొల్చారంలో...**

**కొల్చారం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** అంబేద్కర్ అందరి వాడు అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొల్చారం గ్రామ సర్పంచి కరెంటు ఉమాదేవి రాజాగౌడ్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు దోమకొండ సత్యం అన్నారు. శుక్రవారం కొల్చారంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు భారీఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన బస్టాండ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి చెన్నయ్య, ఆర్టీసీ జూనియర్ క్లర్క్ సంగమేశ్వర్, మాజీ ఉప సర్పంచి చిన్న రాములు, శేఖర్, ప్రభాకర్, పెంటయ్య, సత్యనారాయణ, శివయ్య, శేఖులు, పోచయ్య, శంకర్, పాపయ్య, యాదయ్య, అశోక్, రాజు, సత్యం, శివ్వయ్య, శేఖులు, శంకర్, యాదయ్య, రాజేందర్‌గౌడ్, రాజాగౌడ్, శేఖర్, అంజం, యాదగిరి, శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

**మండలంలో...**

కొల్చారం మండలం వ్యాప్తంగా శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రంగంపేటలో సర్పంచి బండి సుజాత రమేష్, వరిగుంతంలో జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, ఎనగండ్లలో ఎంపీపీ మంజుల కాశీనథ్, సర్పంచి దమ్మన్నగారి వీరారెడ్డి, సంగాయిపేటలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పుర్రె ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, వైసీపీ అల్లు మల్లారెడ్డి, పైతరలో సర్పంచి సంతోష ఎల్లేశం, కోనాపూర్, పైతర, పోతంశెట్టిపల్లి, కిష్టాపూర్, కొంగోడ్, అంసానిపల్లి, జలాల్‌పూర్, చిన్నఘనపూర్ తదితర గ్రామాల్లో స్థానిక సర్పంచులు, నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వరిగుంతం గ్రామంలో అంబేద్కర్ సేవా సమతి, జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పైతర గ్రామం నుండి దళిత సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లయ్య, దళిత సంఘాల నాయకులు, మారెల్లి అనిల్, బాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్కుల్ సురేష్, సీనియర్ జర్నలిస్టు గామని జైపాల్, కొమ్ముల రేందర్‌గౌడ్, వంజరి మల్లేశం, కంచర్ల నాగరాజు, భానుప్రకాష్‌రెడ్డి, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**దార్శనికుడు అంబేద్కర్**

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, గంగాధర్‌లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కిష్టాగౌడ్, నాయకులు రాగి అశోక్, ముత్యంగౌడ్, మోచి కిషన్, బొద్దుల కృష్ణ, సిద్ధిరాంరెడ్డి, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

**నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి...**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధిలోగల అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మెదక్ పట్టణ కౌన్సిలర్ కాసపురం మధు, మాజీ కౌన్సిలర్ అయితారం నర్సింలు, పట్టణ బీఆర్ఎస్వీ నాయకులు కాసపురం కిరణన, సర్పంచి శ్రీను నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గోపాల్‌రావు, యువజన నాయకులు మహేష్, నవీన్, శివ, చాన్, లోహిత్, సురేష్, భువన్, సంబంధిత వార్డు నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఇంటింటికీ పండ్ల పంపిణీ**

**కొల్చారం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని సర్పంచి తిరుణగారి గోదావరి వెంకటరాములు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి మమత, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉప సర్పంచి, వార్డు సభ్యులు పాల్గొని వృద్ధులు, చిన్నారులకు పండ్లు, గుడ్లు, బెస్కెట్లు, కాల్షియం ట్యాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మల్లేశంగౌడ్, టీఆర్ఎస్ నాయకులు నర్సాగౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అరికెల మహేందర్, తోకకు కృష్ణాకర్, వి.నాగరాజు, సుదర్శన్, టి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**రక్తదానం...**

కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో కొల్చారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజు పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజు రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** మండలంలో అంబేద్కర్ జయంతీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మడూర్ గ్రామంలో మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గతంలో ఈ విగ్రహాన్ని మైనంపల్లి హనుమంతరావు ఏర్పాటు చేయించారు. దర్పల్లి గ్రామంలో ఎస్ఐ సుభాష్‌గౌడ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మొక్కలను నాటారు. చిన్నశంకరంపేటలో సర్పంచి రాజిరెడ్డి, భారాస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, భాజాపా మండల అధ్యక్షుడు పోగుల రాజు,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పోతరాజు రమణలు అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.

**నర్సాపూర్ మండలంలో...**

**నర్సాపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని చిల్డ్రన్‌పార్క్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జడ్‌పిటీసి బాబ్యానాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు సత్యంగౌడ్, షేక్ హుస్సెన్, వెంకటేశ్, సూరారం నర్సింలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో...**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుచ్చేష్‌యాదవ్, గోడ రాజేందర్, ఎరుకలి యాదగిరి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నీరుడి చంద్రయ్య దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దళిత సంఘాల అధ్వర్యంలో...**

నర్సాపూర్ మండల పరిధిలోని దళిత సంఘాల అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండ్ రోడ్డు గుండా చిల్డ్రన్ పార్క్ వద్దకు చేరుకుంది. అనంతరం చిల్డ్రన్ పార్క్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కదారి నాగరాజు, సర్వేశ్, బాలకృష్ణ, మహేశ్, గణేశ్, నరేశ్, శాఖమూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


అల్లాదుర్గంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**హన్మంతాపూర్‌లో...**

బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు హన్మంతాపూర్‌లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డి.అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ అధ్వర్యంలో హన్మంతాపూర్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి చిల్డ్రన్‌పార్క్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాగర్, నాగరాజుగౌడ్, మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి జహీర్ ఎక్బాల్, భూషణం, జాన్, నల్లకృష్ణ, ఆరట్ల విజయ్, నరేశ్,అశోక్‌గౌడ్ అభిమానులు, అశోక్‌గౌడ్ యువసేన సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిల్డ్రన్ పార్క్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ అమనేద్కర్ విగ్రహాలను పెట్టడం కాదు ఆయన రాసిన రాజ్యాంగాన్ని అమలుచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, మండల అధ్యక్షులు మల్లేషం, నాయకులు శ్రీనివాస్‌గుప్త, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్,మాజీ సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షులు అశోక్‌గౌడ్, నాయకులు నర్సింగరావు, రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్, దుర్గేశ్, జిల్లా గౌడ సంఘం కార్యదర్శి భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**టిపిఆర్‌టియు అధ్వర్యంలో...**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టిపిఆర్‌టియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిల్డ్రన్‌పార్క్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్‌టియు మండలఅధ్యక్షులు బి.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎల్‌కె.చందర్, రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షులు సామ్యానాయక్, జిల్లా బాధ్యులు లాలునాయక్, చెన్నా, రమేశ్, కౌడిపల్లి మండల అధ్యక్షులు ఆర్.బ్రహ్మాచారి,రాష్ట్ర కెజీబివిల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూపరాణి, వెంకటస్వామి, జెత్యా, ప్రసన్నాకుమార్, ఇంతియాజ్, సత్యనారాయణ, రవినాయక్, భీమ్లా, రాజు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునితా లక్ష్మారెడ్డి

## రిజర్వేషన్లు కల్పించింది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**

**శివ్వంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించింది బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా రత్నాపూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని వారు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ క్యాక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, సర్పంచి బొగ్గుల సాలమ్మ, సీతారాం తండా సర్పంచి సోని రవినాయక్, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జి.శ్రీనివాస్‌గౌడ్, పార్టీ కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు వీరేశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రవేశ పరీక్షలకు సర్వం సిద్ధం

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఆదివారం నిర్వహించే పాఠశాల ప్రవేశ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 2023-24వ సంవత్సరం ప్రవేశ పరీక్షలు జరుగుతున్నాయని, ఆరవ తరగతి ప్రవేశపరీక్ష ఉదయం 10 నుండి 12 గంటలవరకు, ఏడు నుండి 10వ తరగతి పరీక్ష మధ్యాహ్నం 2నుండి 4 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి రావాలని, హాల్‌టికెట్‌పై ఫోటో లేని విద్యార్థులు ఆధార్ కార్డు, బోనాఫైయిడ్‌ను వెంట తెచ్చుకోవాలన్నారు.

## నేటి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**-యూత్ అధ్యక్షుడు చంద్రం క్రిష్ణాగౌడ్**

**కౌడిపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** నేడు మండల కేంద్రమైన కౌడిపల్లిలో నిర్వహించే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనకు మండల వ్యాప్తంగా సర్పంచులు, ఎంపిటీసిలు, కార్యకర్తలు, సంక్షేమ ఫలాలను అందుకున్న లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చంద్రం క్రిష్ణాగౌడు పిలుపు నిచ్చారు. శుక్ర వారం నాడు ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతు శనివారం నాడు కౌడిపల్లిలోని ఓ ప్రయివేట్ పంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళన సభకు మండల నలుమూలల నుండి బిఆర్ఎస్ యూత్ కార్యకర్తలను తరలించడం కోసం తాను కృషి చేసు న్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని అన్ని మండలాల కంటే అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజర్ కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇట్టి ఆత్మీయ సమ్మేళన సభకు స్థానిక ఎమె ్మల్యే చిలుముల మదన్‌రెడ్డి, మెదక్ ఎమె ్మల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పద్మాదేవేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైతున్నట్లు ఆయన గుర్తు చేశారు.

## శివ్వంపేట మండలంలో జడ్‌పిటిసి మహేష్‌గుప్త పర్యటన

**శివ్వంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండలంలో జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త శుక్రవారం వివిధ గ్రామాల్లో పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రత్నాపూర్ గ్రామానికి వెళ్లి నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా జగ్యా తండాకు చెందిన దేవావత్ మాన్య భార్య లక్ష్మి అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే రత్నాపూర్ గ్రామానికి చెందిన చాకలి శంకరయ్య ప్రమాదవశాత్తు కాలు విరగడంతో విషయం తెలుసుకున్న మహేష్‌గుప్త వారి ఇంటికి వెళ్లి బాధితుని చికిత్స నిమిత్తం తక్షణమే 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ బానోత్ రవినాయక్, సర్పంచి బొగ్గుల సాలమ్మ, ఎంపీటీసీ సభ్యులు నాయిని వాణి రామ్మోహన్‌రెడ్డి, శివ్వంపేట సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మా వెంకటేష్, సీతారాం తండా సర్పంచి సోని రవినాయక్, నాయకులు బొగ్గుల యాదగిరి, షేక్ అలీ, ముద్దగళ్ల రాజు, అశోక్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మర్పడ్గ గ్రామంలో బడే నాగరాజు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ మానవత దృక్పథంతో మృతుని కుటుంబ సభ్యులకు గ్రామస్తులతో రూ॥ 5 వేలు పంపించగా వారు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గువ్వల మల్లేశం, బాల్‌రాజు, నగేష్, తొంట రాజు, సురేందర్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నేతలు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**వెల్దుర్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని గోనె మైసమ్మ ఆలయం వద్ద శుక్రవారం స్థానిక సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ నెల 27వ తేదీ నుండి జరిగే గోనె మైసమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా భక్తుల సౌకర్యార్థం దేవాలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, చర్లపల్లి సర్పంచి అశోక్‌రెడ్డి, నాయకులు శేఖాగౌడ్, శ్రావణ్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి జాతర ఆహ్వాన పత్రికను అందజేత

**వెల్దుర్తి, ఏప్రిల్14 ప్రభాతవార్త:** శ్రీమహిషాసుర మర్ధినిగా పేరు గాంచిన గోనె మైసమ్మ జాతరలో మండల ప్రజలే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ నెల 27వ తేదీ నుంచి జరిగే గోనె మైసమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొనాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆముద ఆంజనేయులు, శేఖాగౌడ్, అశోక్‌రెడ్డి, కృష్ణాగౌడ్, సుధాకర్‌గౌడ్, అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే మదన్‌రెడ్డి జాతర ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


మంచిర్యాలకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నేతలు

## మంచిర్యాలకు తరలివెళ్లిన కాంగ్రెస్ నేతలు

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం మంచిర్యాలకు తరలి వెళ్లారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మంచిర్యాలలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ అధ్యక్షుడిని కలిసేందుకు ఉత్సాహంగా కదిలారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆ పార్టీ పీసీసీ ప్రతినిధులు చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణలు ప్రకటించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ రాజ్యం రాబోతుందని వారు వెల్లడించారు. దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేస్తున్న కుటిల నీతిపై అసంతృప్తి కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్, మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సబ్, రమేష్‌రెడ్డి, రామాయంపేట మాజీ పట్టణ అధ్య క్షులు డాకి స్వామి, నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, నార్సింగి మండల అధ్యక్షులు గోవర్ధన్, రామాయంపేట పట్టణ కార్యదర్శి అల్లాడి వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధాగౌడ్, రామాయంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ సల్మాన్, నవీన్ చౌదరి, జాకీర్, శ్రీకాంత్ ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా సభ్యత్వ బీమా : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసుకొని చనిపోయిన కార్యకర్తకు మంజూరైన రూ.2 లక్షల చెక్కును అందజేశారు. వీరోజిపల్లి గ్రామానికి చెందిన పల్లెబోయిన రాములు మృతి చెందడంతో వారికి పార్టీ సభ్యత్వం తరపున మంజూరైన చెక్కును అతని భార్య పి.శోభకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ పంతులు, మండల రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, నాయకులు కిషన్, అరవింద్, అమర్‌నాథ్ తదితరులు ఉన్నారు.


సిద్దిపేట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు


సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పిఆర్‌టియు నాయకులు


కొమురవెల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


హుస్నాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్


హుస్నాబాద్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంపిపి మానససుభాష్ తదితరులు



అంగడికిష్టాపూర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు


వర్గల్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


జగదేవ్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు


గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు


లకుడారంలో అంబేద్కర్‌కు పూలమాల వేస్తున్న దేవి రవీందర్

# ఊరూరా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట, ప్రభాతవార్త/బెజ్జంకి/నంగునూరు/కొమరవెల్లి/తొగుట/కోహెడ/మిరుదొడ్డి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం జిల్లాలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో దళిత సంఘాలు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన భారీ బైక్ ర్యాలీలు నిర్వహించి జైభీంనినాదాలు మార్మోగించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, కమిషనర్ సంపత్‌కుమార్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే సీపీ కార్యాలయంలో సీపీ శ్వేత అదేశాల మేరకు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించరు. కార్యక్రమంలో పోలీసు అధికారులు రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, దేవరెడ్డి, రఘుపతి రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో...**

బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండు అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి టిపిసిసి ఉపాధ్యక్షులు సామల కిరణ్, నాయకులు బెల్లయ్యనాయక్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు, కత్తి వెంకటస్వామి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), ఎస్సీ సెల్‌నాయకులు బొమ్మల యాదగిరి, డాక్టర్ సూర్యచంద్రవర్మ, ముద్దం లక్ష్మీ, సతీష్‌గౌడ్, అంజయ్య, స్వప్న, నరసవ్వ, స్రవంతి, వెంకట్ పాల్గొన్నారు.

**కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో...**

జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో గల అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీను, నాయకులు రవీందర్, భూమయ్య, అంజనేయులు, రాజయ్య, వర్కోల్ రాములు తదితరులు పాల్గొన్నారు.

**పిఆర్‌టియు అధ్వర్యంలో...**

పిఆర్‌టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్‌లో గల అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధానకార్యదర్శి పంతం వెంకటరాజం, నాయకులు హనుమారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్, రవి, జగన్, లక్ష్మీనారాయ; శ్రీనివాస్‌గౌడ్, రామకృష్ణ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్, పవన్‌కుమార్, కెవిఎస్ రెడ్డి, కనకారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

**రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...**

జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్‌లోగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగరి నాగరాజు, జిల్లా అధ్యక్షులు కూర ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అబూద్, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కటకం మౌనయ్య, హరిశేఖర్, రాజేశం, లక్ష్మణ్, అశోక్, మల్లేశం, సంకీర్తనరెడ్డి, శ్రీనివాస్, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**

బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, నాయకులు రోశయ్య, జనార్ధన్, గోనె మార్కండేయులు, వెంకటేశం, సత్యనారాయణ, యాదగిరి, శ్రీనివాస్, శ్రీనివాస్, యాదన్‌రావు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**

మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని కొమురవెల్లి, ఐనాపూర్, మర్రిముస్త్యాల, గురువన్నపేట, పోసాన్‌పల్లి, తపాస్‌పల్లి, రాంసాగర్, కిష్టంపేట, గౌరాయపల్లి గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**

మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలన ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేం ద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఐలేని శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగిస్తూ..డప్పుచప్పుళ్లు, మహిళల కోలాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బేగంపేట, తోటపల్లి గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల అధ్వర్యంలో బైక్ ర్యాలీలు నిర్వహించారు. అలాగే వీరాపూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన చిలుముల మోహన్ సొంత ఖర్చులతో విగ్రహం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అహార భద్రత కమీషన్ సభ్యులు వోరుగంటి అనంద్, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కవిత, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపిడిఓ దమ్మని రాము, ఎస్ఐ ప్రవీణ్‌రాజ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నంగునూరులో...**

మండలంలోని పాలమాకుల, ముండ్రాయి, రాజగోపాల్‌పేట, నంగునూరు, బద్దిపడగ, నర్మెట్ట తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాలమాకుల, నంగునూర్, రాజగోపాల్‌పేట, నర్మేట, ముండ్రాయి గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి, బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

**కోహెడలో...**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**తొగుటలో...**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్య, సర్పంచ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, కంకణాల నర్సింలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కంది రామిరెడ్డి, స్వామి, యాదగిరి, సుతారి రమేష్, శ్రీశైలం, నరేందర్‌గౌడ్, సంతోష్ యాదవ్, శివయ్య, ప్రశాంత్, పర్శరాములు, అంజనేయులు, వెంకటయ్య, రాజశేఖర్, మహేష్, స్వామిగౌడ్ పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి గజ్జల సాయిలు, ఎఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తోట అంజిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సర్పంచ్ రాములు, ఎంపిటిసి సుతార్ నరసింహులు, బిఆర్ఎస్ నాయకులు గొట్టం రాధాకృష్ణ, చారువాక కుమార్, మల్లయ్య, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాల మహానాడు అధ్వర్యంలో మద్దెల రాజేశం, దార స్వామి ఆధ్వర్యంలో భారీ చిత్రపటంతో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అలాగే డిఎస్పీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఈవో, వ్యవసాయశాఖ, సహకార శాఖ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూంపల్లిలో సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మీ వెంకటయ్యలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించు.

**హుస్నాబాద్ మండలంలో...**

**హుస్నాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి పార్టీ శ్రేణులతో కలిసి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, ఎంపిపి లకావత్ మానస సుభాష్, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మున్సిపల్ అధ్వర్యంలో...**

అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. మున్సిపల్ వైస్ చైర్మెర్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు, బిజెపి నాయకులు, సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

**మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో...**

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఎంపిపి లకావత్ మానససుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కుమారస్వామి, ఎంపివో సత్యనారాయణ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**బిజెపి అధ్వర్యంలో...**

అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డితో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ కోమటి స్వర్ణలత, నాయకులు జనగామ వేణుగోపాల్‌రావు, బొమ్మగాని సతీష్, కందుకూరి సతీష్, స్వరూప, సమ్మయ్య, పోలోజు రవీందర్, రాంప్రసాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**మంజులక్క యువసేన ఆధ్వర్యంలో...**

అ ంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మంజులక్క యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని మంజులక్క యువసేన కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు పాల్గొన్నారు.

**మహ్మదాపూర్ గ్రామంలో...**

మహ్మదాపూర్ గ్రామంలో శుక్రవారం అంబేద కర్ 132వ జయంతి వేడుకలను సర్పంచ్ పిట్టల సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొంకటి రాజు, రమేష్, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కేశవాపూర్ గ్రామంలో...**

అక్కన్నపేట మండలంలోని కేశవాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ బొమ్మగాని రాజేశం ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోనగిరి కుమారస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్థులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

**అంతకపేటలో...**

అక్కన్నపేట మండలంలోని అంతకపేట క్రాస్‌రోడ్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావబోయిన రవి, బండి శ్రీనివాస్, రాజు, చిన్న రాజు, అజయ్, సోయ, రమేష్, బాల్‌రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో...**

హుస్నాబాద్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి వాసాల సతీష్, సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ తోట మహేష్‌లు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

**హుస్నాబాద్ బస్ డిపోలో...**

హుస్నాబాద్ పట్టణంలోని బస్‌డిపోలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు,సిబ్బంది పాల్గొన్నారు.

**చేర్యాలలో....**

**చేర్యాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం.నాగేశ్వర్‌రావు, ముస్త్యాల బాలనర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్‌రెడ్డి స్థానిక అంగడి బజార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ పూర్మ వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, కౌన్సిలర్లు పచ్చిమడ్ల సతీష్, ఆడెపు నరేందర్, బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల అధ్యక్షులు శివగారి అంజయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు పచ్చిమడ్ల సిద్దిరాములు, జాయింట్ సెక్రటరీ బూరగోని తిరుపతి, నాయకులు చింతల పర్శరాములు, ఎర్రోళ్ళ రామచంద్రం, బుట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

**చిన్నకోడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పిట్ల పర్శరాములు, నాయకులు అక్కి సంతోష్‌కుమార్, భూమేష్‌గౌడ్, శివరాంగౌడ్, రాజిరెడ్డి, నాగరాజు, రమేష్, భాస్కర్, విష్ణుమూర్తి, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా వైఎస్ఆర్ టిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చిన్నకోడూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**గ్రంథాలయంలో...**

అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజం ముందుకు సాగాలని ఎంపిటిసి పానుగంటి శారదరమేష్ అన్నారు. చిన్నకోడూరులోని గ్రంథాలయంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సాదక్ అలీ, గ్రంథాలయ పాలకురాలు సి.హెచ్.కనకలక్ష్మి, సిబ్బంది సత్యనారాయణ పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** మండలంలో బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగడికిష్టాపూర్, నర్సన్నపేట, గణేష్‌పల్లి, చేబర్తి, శివారువెంకటాపూర్, ఎర్రవల్లి, పాతూరు, ఇప్పలగూడెం తదితర గ్రామాల్లో జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

**వర్గల్ మండలంలో...**

**వర్గల్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వర్గల్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లు యాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, పార్టీ మండలఅధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఏఎస్ఐ మధుసూదన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి పోచయ్య, మాజీ మండల అధ్యక్షుడు నాగరాజు, గ్రామ సర్పంచ్ తూంకుంట గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ పసుల రమేష్‌ముదిరాజ్, ఎంపిటిసి స్వామి, ఎండి.ఫారూఖ్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


చేర్యాలలో అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలలువేస్తున్న నేతలు

**జగదేవ్‌పూర్‌లో...**

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో జైభీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా యూత్ కమిటీ సభ్యులు జైభీమ్ అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్‌విగ్రహానికి ఎంపిపి బాలేషం గౌడ్, సర్పంచ్ కొత్త లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. అలాగే బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సభను నిర్వహించారు. కార్యక్రమంలో జైభీమ్ యూత్ అధ్యక్షుడు కరుణాకర్, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ బింగి మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు జంగని అయిలయ్య, జైభీమ్ నాయకులు మరాటి కృష్ణమూర్తి, గుర్జకుంట రామస్వామి, గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ మాసపాక యాదగిరి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు కర్రోళ్ళ కనకయ్య, దుబ్బాక కుమార్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు, కోశాధికారి కొంపల్లి శ్రీను, రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్, జగదేవ్‌పూర్ ఈఓ హరిప్రసాద్, వార్డు సభ్యులు మచ్చ గణేష్, మహేష్, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

**ములుగు మండలంలో...**

**ములుగు, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ములుగు మండల వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి పెద్దబాల్ లావణ్య అంజన్‌గౌడ్, జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు జుబేర్‌పాషా, ఏసిపి రమేష్, ఎస్ఐ రంగా కృష్ణ, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కోదూరు భూపాల్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అధికారులు, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** శుక్రవారం రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గజ్వేల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాలే దేశానికి శ్రేయస్కరమన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ 132వ జయంతిని మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ జకియొద్దీన్‌తో పాటు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కొండపాక మండలంలో...**

**కొండపాక, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** శుక్రవారం అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా రైతుబంధు నాయకుడు దేవి రవీందర్ కుకునూరుపల్లిమండలం లకుడారంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మంగోల్, కుకునూరుపల్లి, తిప్పారం, రిమ్మనగూడ, ఆర్ ఆండ్ ఆర్ కాలని ఎర్రవల్లి, సింగారంతోపాటు గజ్వేల్ మండల పరిధిలోని మరికొన్ని గ్రామాల్లో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, అంబేద్కర్ సంఘాల సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. కొండపాక మండలంలోని దుద్దెడ, కొండపాక, సిర్సనగండ్ల, వెలికట్ట, బందారం, అంకిరెడ్డిపల్లితో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా జయంతి వెడుకలను నిర్వహించారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సైతం పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## పరుగుతో ఆరోగ్యం పదిలం

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** పరుగుతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలు, బాలురు, పురుషులకు విడివిడిగా పట్టణ కేంద్రంలో 5కె రన్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత జయంతి రోజున రన్నింగ్ పోటీ నిర్వహించడం సంతోషకరమన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు భాగ్యరెడ్డి, పద్మ, బోజు రమాదేవిరవీందర్, అసోసియేషన్ కార్యదర్శి రమేష్, బాధ్యులు జంగపెల్లి వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలో బాల కార్మికుల సర్వే

**కొండపాక, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ఇటుక బట్టిల్లో పనిచేస్తున్న బాల కార్మికుల వివరాలను వెంటనే అందించాలని గురువారం అదనపుకలెక్టర్ ముజామిల్‌ఖాన్ మేదినిపూర్ గ్రామాన్ని సందర్శించి అదేశాలు జారీ చేశారు. కలెక్టర్ అదేశాల మేరకు శుక్రవారం గ్రామంలోని ఇటుక బట్టిల వద్ద కార్యదర్శి రవళిక, ఎఎన్ఎం నాగలక్ష్మి, అంగన్‌వాడి టీచర్లు ఉమరాణి, పుష్పలత, అశా వర్కర్ విజయలక్ష్మిలు కలిసి సర్వే నిర్వహించారు. బడికి వెళ్లె పిల్లలు, బడి మానేసిన పిల్లలు, ఇమ్యూనైజెషన్ వివరాలను, కార్మికుల వివరాలను సర్వేచేసి నమోదు చేసుకున్నారు.

### అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలివెళ్లిన ప్రజాప్రతినిధులు


**మర్కుక్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** హైదరాబాద్‌లో అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణకు ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు.

### అంగన్‌వాడీ చిన్నారులకు కుర్చీలు అందజేత

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని బిజివెంకటాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ చిన్నారులకు శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చెక్కల నరేష్ సొంత ఖర్చులతో కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజులరమేష్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్‌ముదిరాజ్, స్థానిక ఉపసర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు, యువకులు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

## గుడుంబాను తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**చేర్యాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** అక్రమంగా గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం చేర్యాలలో ఎక్సైజ్‌పోలీసులు తనీఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మద్దూరు మండలం హనుమతండాకుచెందిన ఇస్లావత్ రవి 4.5 లీటర్ల నాటుసారాని ద్విచక్రవాహనంపై తరలిస్తుండగా పట్టుకున్నట్లు వారు తెలిపారు. నాటుసార, ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అనం తరం ఎక్సైజ్ సిఐ మహేందర్‌కుమార్ మాట్లాడుతూ ఎక్కడైన గుడుంబా, గంజాయిని తరలించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సైలు వినోద్‌కుమార్, సురేష్, సిబ్బంది ఫరీద్, రవి పాల్గొన్నారు.


గుడుంబాను తరలిస్తున్న వ్యక్తితో ఎక్సైజ్ పోలీసులు

